RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 17 శుక్రవారం, ఏప్రిల్ 25, 2025, పేజీలు - 8 వెల : 3/-

వాస్తవ తెలంగాణ

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిబయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్ గా నిలిచిన వాస్తవ తెలంగాణ

విలేఖరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న వాస్తవ తెలంగాణ
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండల వారిగా,
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా విలేఖరులు,
యాడ్ ఎక్సెక్యుటివ్స్(పురుషులు లేదా స్త్రీ) కావలెను

CONTACT 8499902850
www.vastavatelangana.com
vastavatelangana@gmail.com

# 'ప్రపంచానికి దారిచూపేలా భారత్ సమ్మిట్ 2025'



హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీల్లో'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సమ్మిట్ లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. అంతేకాక 100కు పైగా ప్రగతిశీల రాజకీయ పార్టీలు, 40 నుంచి 50 మంది వరకు మంత్రులు, మరో 50 మంది వరకు ఎంపీలు, సెనేటర్లు ఈ సమావేశానికి హాజరు కానున్నారు.అయితే తాజాగా భారత్ సమ్మిట్ 2025 కు తగిన ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించిన వీడియోను తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం పోస్ట్ చేసింది. ప్రపంచానికి దారి చూపేలా భారత్ సమ్మిట్ 2025 అని క్యాప్షన్ ఇచ్చింది. ఇక హైదరాబాద్ వేదికగా నిర్వహించబోయే భారత్ సమ్మిట్ 2025 అనేది చరిత్రలో నిలిచిపోతుందని తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని భట్టి అన్నారు. సమ్మిట్ నిర్ణయాలను తెలంగాణలో అమలు చేస్తామని.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేస్తామని తెలిపారు.

## భారత్అమెరికా వాణిజ్య ఒప్పందం..

### సుంకాల తగ్గింపుపై ట్రంప్ కీలక ప్రకటన



అమెరికా :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. భారత్ కొన్ని రకాల వస్తువులపై సుంకాలు తగ్గించడానికి సిద్ధంగా ఉందని.. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ ప్రకటన ఇరు దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చల్లో కీలక మలుపు తిప్పింది. అయితే ఏయే ఉత్పత్తుల మీద సుంకాలు తగ్గనున్నాయనే అంశం పై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. ఓవల్ ఆఫీస్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించారు.భారత్, అమెరికా అధికారులు ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మీద వాషింగ్టన్ డీసీలో ఈ నెల 23న చర్చలు ప్రారంభించారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు తెరుచుకుంటాయని.. ఇరు దేశాల్లోని ఉద్యోగులు, రైతులు, పారిశ్రామికవేత్తలకు నూతన అవకాశాలు లభిస్తాయని అమెరికా ఇప్పటికే ఆశాభావం వ్యక్తం చేసింది. టారిఫ్, టారిఫేతర అడ్డంకులను తగ్గించుకోవాలని అమెరికా భావిస్తున్నట్లు యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ తెలిపారు.ఈ ఒప్పందానికి సంబంధించిన షరతులకు ఇరు దేశాలు తుది రూపం తీసుకొచ్చాయి.

## భూ భారతి చట్టంతో రైతులకు న్యాయం



సిద్దిపేట జిల్లా: భూ లావాదేవీలు పారదర్శకంగా ఉండేలా భూ భారతి చట్టం తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి ంచారు. 30 సంవత్సరాల క్రితం అమ్మిన భూమి ధరణిలో మళ్లీ పాత యజమాని పేరుతో వచ్చిందని..దీంతో పంచాయతీలు, గొడవలు మొదలయ్యాయని అన్నారు. భూమి రక్షణం కోసం భూ భారతి చట్టం తెచ్చామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురై అన్యాక్రాంతం అయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాళ(గురువారం) సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.గ్రామాల్లో భూముల పేరు మీద పంచాయతీలు ఉండద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సొంత కుటుంబాల్లోనే భూ పంచాయతీలు అవుతున్నాయని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ భూములను కాపాడుకోవాలని.. వాటిని అభివృద్ధికి వాడుకోవాలని సూచించారు. భూ భారతిలో గౌరవెల్లి , దేవాదుల ఏ ప్రాంతం కిందకు వస్తుందో స్పష్టంగా వివరాలు ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు.. పాకిస్థాన్ అమ్మాయిలు బ్యాన్

హైదరాబాద్:తెలంగాణ రాజధాని, విశ్వనగరంగా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ పోటీలు తొలి సారిగా హైదరాబాద్ లో జరగనుండటం విశే షం. ఈ మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ పోటీలు మే 7 నుంచి మే 31 వరకు నిర్వహించనున్నారు. హైదరా బాద్‌లోనే ఈ మిస్ వరల్డ్ ప్రారంభ, ముగింపు వేడుకలు జరగనున్నాయి. ఈ ప్రపంచ సుందరి అందాల పోటీలు 28 సంవత్సరాల తర్వాత భారత్‌లో జరగనున్నాయి. ఈ పోటీలకు ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల నుంచి యువ తులు పాల్గొననున్నారు.ఇక ఈ మిస్ వరల్డ్ పోటీలను 1951




లో యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఎరిక్ మోర్లీ స్థాపించారు. అప్పటినుంచి ఈ ఐకానిక్ పోటీలు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో జరుగుతున్నాయి. తాజాగా ఈ ఏడాది పోటీలు హైదరాబాద్ లో నిర్వహించడం రాష్ట్రానికి శుభపరిణామంగా భావించవచ్చు. ఈ పోటీల ద్వారా ప్రపంచం దృష్టి మరోసారి భాగ్యనగరంపై ఉంటుంది.అయితే ఇటీవల జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడి దృష్ట్యా పాకిస్థాన్ పై సంచలన నిర్ణ యాలు తీసుకుంటోంది భారత ప్రభుత్వం. ఇప్పటికే సింధూ నదీ జలాలు పాక్ కు వెళ్లకుండా చర్యలు తీసుకుంది. భారత్ లోని పాకిస్థాన్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో పాకిస్థాన్ యువతులను హైదరాబాద్ లో జరిగే మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంటారా? అనే సందేహం నెలకొంది. తాజా పరిణామాలు గమనిస్తే పాకిస్థాన్ అమ్మాయిలకు భారత్ లో ఎంట్రీ లేనట్లే కనిపిస్తోంది. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది.జ మ్మూకశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పెహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమంలో 26 అమాయకులు మృతి చెందారు.



'భూమి అంచుల వరకూ వెంబడించి'

## మోడీ మాస్ వార్నింగ్!

జమ్మూకశ్మీర్:జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఘోర ఘటన దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఇప్పటికే 'ఎక్స్' వేదికగా స్ట్రాంగ్ గా స్పందించిన ప్రధాని మోడీ.. అనంతరం సీసీఎస్ భేటీలో పలు కీలక నిర్ణ యాలు తీసుకున్నారు. ఇందులో ప్రధానంగా... పాకిస్థాన్ తో సింధూనదీ జలాల ఒప్పందాన్ని నిలిపేయాలని నిర్ణయిం చుకున్నారు.సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) భేటీలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## స్మితా సబర్వాల్‌కు దానం నాగేందర్ సపోర్ట్

### కేసీఆర్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్

హైదరాబాద్:హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఓ పోస్టును రీట్వీట్ చేసి పోలీసుల విచారణను ఎదుర్కొన్న సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంఘీ భావం తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఆమెపై కొందరు కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తుండగా.. దానం నాగే ందర్ మద్దతు పలకడం చర్చనీయాంశంగా మారింది.స్మతా సబ ర్వాల్ సోషల్ మీడియాలో రీట్వీట్ చేసిన విషయంలో తప్పేమీ లేదన్నారు దానం నాగేందర్. ఆమె అక్కడి వాస్తవ పరిస్థితినే ప్రజలతో పంచుకున్నారని అన్నారు. ఇందులో కాంగ్రెస్ ప్రభు త్వంను ఉద్దేశించి ఆమె ఏమీ అనలేదన్నారు. సదరు అధికా రిణిపై విమర్శలు అనవసరమని దానంగా నాగేందర్ స్పష్టం చేశారు. మరోవైపు, కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సీఎస్ శాంతి కుమారి అవమానానికి గురయ్యారని అన్నారు. ఆమె ఉద్యోగ జీవితంలో ఇప్పటి వరకు ఎలాంటి రీమార్క్ లేదని చెప్పారు.మరోవైపు, మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్)పై దానం నాగేందర్ ఆసక్తికర



వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ మహాసభపై దానం స్పందించారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ మహాసభ విజయవం తమవుతుం దన్నారు.కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సభకు ప్రజలు భారీగా హాజరవుతారని దానం నాగేందర్ చెప్పుకొచ్చారు. కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ఏం మాట్లాడతారన్న విషయంపై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని దానం నాగేందర్ అన్నారు. కాగా, బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఇప్పటికే ఆ పార్టీ నేతలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్న విషయం తెలిసిందే. లక్షలాదిగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు.ఇది ఇలావుండగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్మితా సబర్వాల్‌పై కొందరు కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. వాటికి ఆమె కూడా బదులిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో భావాన్ని ప్రకటించే హక్కు కూడా లేదా? అని ప్రశ్నిస్తున్నారు. 2వేల మంది ఆ ట్వీట్ ను రీట్వీట్ చేస్తే.. తనపైన మాత్రమే చర్యలు ఎందుకు తీసుకొంటున్నారని ప్రశ్నిస్తున్నారు.స్మితా సబర్వాలపై మరో నేత గరం గరం!హైదరాబాద్ కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారానికి సంబంధించి ఓ చిత్రాన్ని ఎక్స్ వేదికగా రీట్వీట్ చేయడంతో వివాదం ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌ను వీడటం లేదు. ఇప్పటికే ప్రభుత్వానికి సంబంధించిన కొందరు, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మరికొందరు ఆమెపై విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. పోలీసులు నోటీసులు జారీ చేయడంతో వారి ఎదుట హాజరై విచారణకు సహకరించినట్లు స్మితా సబర్వాల్ వెల్లడించిన విషయం తెలిసిందే.తాజాగా, స్మితా సబర్వాల్‌పై మరో కాంగ్రెస్ నేత సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలా మాట్లాడుతున్నారని స్మితా సబర్వాల్ ను ప్రశ్నించారు కాంగ్రెస్ నేత గజ్జెల కాంతం. అంతేగాక, ఆమెపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం..

### ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో హై-టెన్షన్



ఛత్తీస్‌గఢ్:ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో టెన్షన్ వాతావరణం కంటిన్యూ అవు తోంది. కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం కురిపిస్తు న్నాయి కేంద్ర బలగాలు. మావోయిస్టులు పెద్ద సం ఖ్యలో ఉన్నారన్న సమాచారంతో హెలి కాప్టర్లు, డ్రోన్లతో దాడులు చేస్తున్నారు. బీజాపుర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉదయం ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.బీజాపుర్ జిల్లా ఊసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే కర్రెగుట్టల కేంద్రంగా అగ్రనేతలు, మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్రెగుట్టలలో దాదాపు 1000 మంది మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం. అగ్రనేత హిడ్మా నేతృత్వంలో వీరంతా అక్కడకు చేరినట్లు తెలుస్తోంది.

## బీఆర్ఎస్ నేషనల్ కాదు లోకల్ అట



హైదరాబాద్:కేసీఆర్ నాయకత్వంలోని భారత్ రాష్ట్ర సమితి ప్రస్తుతం తన అస్తిత్వంపైనే ఒక రక మైన అంతర్మథనంలో పడిందా? తెలం గా ణ రాష్ట్ర సమితి రాష్ట్రంలో అప్రతిహత విజ యాలు సాధించిన పార్టీ, జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టాలనే ఆకాంక్షతో బీఆర్ఎస్ గా రూపాంతరం చెందిన తర్వాత వరుస పరాజయాలను చవిచూసింది. ఇటీవల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు బీఆర్ఎస్ జాతీయ పార్టీ కాదని, అది ఒక ప్రాంతీయ పార్టీనే అనే సంకేతాలను పంపడంతో పార్టీ పేరు మార్పుపై, దాని భవిష్యత్ ప్రయాణంపై మళ్లీ తీవ్రమైన చర్చ జరుగుతోంది.టీఆర్ఎస్ గా ఉన్నప్పుడు పదేళ్లపాటు తెలంగాణలో అధికారంలో కొనసాగిన కేసీఆర్ పార్టీ, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలని భావించింది. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత్ రాష్ట్ర సమితిగా మార్చారు. అయితే ఈ పేరు మార్పు తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే పార్టీ అధికారాన్ని కోల్పోయింది. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపుగా శూన్యంగా మిగిలింది. మే 27న పార్టీ 25వ రజతోత్సవాన్ని జరుపుకోనున్న సందర్భంగా, ఈ వేడుకలు కూడా బీఆర్ఎస్ పేరుతోనే జరుగుతున్నాయి.రజతోత్సవం సందర్భంగా ఒక ప్రముఖ తెలుగు దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. "రాబోయే రోజుల్లో కేంద్రంలో సొంత బలంతో ఏ జాతీయ పార్టీ అధికారంలోకి రాలేదు. బీఆర్ఎస్ తో పాటు దెబ్బతిన్న ప్రాంతీయ పార్టీలు తమ సొంత రాష్ట్రాల్లో బలం పుంజుకొని మరింత బలంగా ఎదుగుతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

## 'మార్గదర్శకుడు' చంద్రబాబుపై

### చిరంజీవి ఆసక్తికర వ్యాఖ్యలు

విజయవాడ:తాజాగా విజ యవా డలో నిర్వహిం చిన "మైండ్ సెట్ షిఫ్ట్" పుస్తకా విష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ పుస్తకాన్ని ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు కోడలు శరణి రచించారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని ఆవిష్కరి ంచిన చంద్ర బాబు.. తొలి ప్రతిని చిరంజీవికి అందించారు. ఈ సందర్భంగా చిరు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు .అవును... తాజాగా విజయవాడలో జరిగిన కార్యక్ర మంలో ఒకే వేదికపై మెగాస్టార్ చిరంజీవి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసీనుల య్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన చిరం జీవి.. చంద్రబాబుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశా రు. ఇందులో భాగంగా... కాలేజీ రోజుల నుం చే చంద్రబాబు నాయకత్వ లక్షణాలు ప్రదర్శిం చారని అన్నారు.ఇదే సమయంలో... ప్రజల సంక్షేమ, రాష్ట్రాభివృద్ధి కోసం చంద్ర బాబు చాలా కష్టపడ్డారని కొనియాడారు. ప్రధానంగా తనకు సినిమా అంటే ఎంత మక్కువ ఉందో.. చంద్రబాబుకు కూడా రాజకీయాల పట్ల అదే మక్కువ ఉందని, అది చూపించే ఆయన ఈ రంగాన్ని ఎంచు కున్నా రని అన్నారు. వచ్చిన ప్రతీ అవకా శాన్ని ఎదగడానికి ఆయ న ఉపయోగించుకున్నారని చిరు తెలిపారు. ఇక...



ఆయన నాయ కత్వంలో హైదరాబాద్ ను ఐటీ నగరంగా తీర్చిదిద్దారని చెప్పిన చిరంజీవి.. దూరదృష్టి గల నాయ కుడైన చంద్రబాబు ఐటీ, డిజిటల్ రంగాల్లో ఎన్నో పురోగతులను తీసుకొచ్చారని.. ఆయన రాజకీయాల్లో మార్గదర్శకుడని ఏపీ ముఖ్య మంత్రిని చిరంజీవి కొనియాడారు.ఇదే సమయంలో... చిరంజీవినీ చంద్రబాబు కొనియాడారు. ఇందులో భాగంగా.. సినీనటులు సామాజిక సేవ గురించి ఆలోచించడం అరుదని, అలా చేసిన తొలి వ్యక్తి చిరంజీవి అని చంద్రబాబు అన్నారు. తాను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాము అప్పుడప్పుడూ కలుసుకునేవాళ్లమని.. బ్లడ్ బ్యాంక్ పెట్టాలనుకుంటున్నానని, స్థలం కావాలని అడిగేవారని తెలిపారు.



కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..

## విచారణ వాయిదా

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై హెచ్‌సీయూ, తెలంగాణ సర్కార్ కు మధ్య వివాదం తారా స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవలే కంచ గచ్చిబౌలి భూములను టీజీఐఐసీకి కేటాయింపు, టీజీఐఐసీకి కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.అదేవిధంగా ఆ భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కోరుతూ.. వట ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థతో పాటు మరో ముగ్గురు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

